# పారిశ్రామిక రంగం - సేవలు

★ భారత్‌లో ప్రణాళిక - అభివృద్ధి విభాగాన్ని ఏర్పాటు చేసిన సంవత్సరం - **1944**

★ స్వాతంత్ర్యం అనంతరం భారత్‌లో తొలి పారిశ్రామిక తీర్మానాన్ని చేసిన తేది - **1948 ఏప్రిల్ 6**

★ మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు ప్రాధాన్యం ఇచ్చిన పారిశ్రామిక తీర్మానం - **1948**

★ 1948 పారిశ్రామిక తీర్మానం పరిశ్రమలను ఎన్ని వర్గాలుగా విభజించింది? - **నాలుగు**

★ సామ్యవాద సమాజ స్థాపనకు ప్రాధాన్యం ఇచ్చిన పారిశ్రామిక తీర్మానం 1956. దీన్ని 1956 ఏప్రిల్ 30 న ప్రకటించారు. దీన్నే ఆర్థిక రాజ్యాంగం అని కూడా పేర్కొంటారు.

★ పరిశ్రమల అభివృద్ధి - క్రమబద్ధీకరణ చట్టాన్ని చేసిన సంవత్సరం - **1951**

★ లైసెన్సింగ్ విధానాల లోపాలను పరిశీలించడానికి ఏర్పాటు చేసిన కమిటీ - **హజారే కమిటీ**

★ పారిశ్రామిక తీర్మానం - 1977 ను ప్రకటించిన ప్రభుత్వం - **జనతా ప్రభుత్వం**

★ పారిశ్రామిక తీర్మానం - 1977 ప్రాధాన్యం ఇచ్చిన రంగం

**- చిన్న పరిశ్రమలు (ఈ తీర్మానంలో జిల్లా పారిశ్రామిక కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.)**

★ వెనుకబడిన జిల్లాల్లో పరిశ్రమలను అభివృద్ధి చేయడం అనేది దేనికి సంబంధించినభావన? **ఆర్థిక ఫెడరలిజం**

★ ఆర్థిక ఫెడరలిజం భావనను తెలిపిన పారిశ్రామిక తీర్మానం ఏది? - **1980**

★ మొదటిసారిగా పర్యావరణ సమతౌల్యాన్ని ప్రస్తావించిన తీర్మానం - **1980**

★ భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ పరిశ్రమ నిర్మాణం ఏ ప్రణాళికలో పూర్తయ్యింది - **మూడో ప్రణాళిక**

★ సంయుక్త రంగాన్ని ఏర్పాటు చేసిన పారిశ్రామిక తీర్మానం ఏ సంవత్సరంలోది? - **1970**

★ న్యూక్లియస్ సంస్థలు అనే భావనను ప్రవేశపెట్టిన తీర్మానం - **1980**

★ లైసెన్స్‌ల విస్తృత ఏకీకరణ (బ్రాడ్ బ్యాండింగ్) పథకాన్ని ప్రవేశపెట్టిన సంవత్సరం - **1984**

★ పారిశ్రామిక విధానం - 1991 ను ప్రవేశపెట్టిన తేది **-1991 జులై 24**

★ విదేశీ మారకద్రవ్య నియంత్రణ చట్టం (ఎఫ్ఈఆర్ఏ)ను చేసిన సంవత్సరం

**- 1973 (1998 లో దీన్ని సవరించి విదేశీ మారకద్రవ్య నిర్వహణ చట్టం (ఎఫ్ఈఎంఏ)గా ప్రవేశపెట్టారు.)**

★ 'పారిశ్రామిక, వ్యవసాయ, విత్త, వాణిజ్య సంస్థల్లో ప్రభుత్వ యాజమాన్యం, నిర్వహణే ప్రభుత్వ రంగం' అని ఎవరు పేర్కొన్నారు? **- హెన్సన్**

★ ప్రభుత్వ శాఖల ఆధీనంలో నిర్వహించే సంస్థలు **- శాఖాపరమైన సంస్థలు (డిపార్ట్‌మెంటల్ అండర్‌టేకింగ్స్)**

★ శాఖాపరమైన సంస్థలకు ఉదాహరణలు **- రైల్వే, పోస్టల్ శాఖలు**

★ ప్రత్యేక చట్టం ద్వారా ఏర్పాటు చేసే సంస్థలు **- ప్రభుత్వ కార్పొరేషన్లు.**

**ఉదా: ఎల్ఐసీ, ఎఫ్‌సీఐ, ఐఓసీ, ఎస్‌టీసీ మొదలైనవి.**

★ కంపెనీల చట్టం నిబంధనల ప్రకారం - జాయింట్ స్టాక్ కంపెనీ పద్ధతిలో ఏర్పాటు చేసిన సంస్థలు - **ప్రభుత్వ కంపెనీలు.**

**ఉదా: హెచ్ఎంటీ, హిందుస్తాన్ షిప్‌యార్డ్, ఇండియన్ టెలిఫోన్ పరిశ్రమ**

★ 1951 లో ప్రభుత్వరంగ సంస్థల సంఖ్య **- 5 (వీటి పెట్టుబడి విలువ – రూ.29 కోట్లు)**

★ స్థూల స్థిర మూలధన కల్పన (జీఎఫ్‌సీఎఫ్) అంటే? సీఎస్ఓ ఉత్పత్తి మదింపు ప్రకారం - నిర్మాణం, యంత్రాలు, పరికరాల కింద మదింపు చేసిన మూలధన వస్తువులన్నింటిని కలిపితే వచ్చేది.



R-16-12-16

www.eenadupratibha.net

**పారిశ్రామిక రంగం - ఆర్థిక సంస్కరణలు**

★ ఆర్థిక సంస్కరణల్లో ప్రధాన అంశాలు - సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ

★ ప్రభుత్వ నిబంధనలు, నియంత్రణలను సులభం చేయడమనే విధానం - **సరళీకరణ (లిబరలైజేషన్)**

★ ప్రభుత్వ సంస్థల్లో ప్రైవేటు రంగ భాగస్వామ్యాన్ని పెంచడం

**- ప్రైవేటీకరణ (ప్రభుత్వరంగ సంబంధిత సంస్థల నియంత్రణ, నిర్వహణలను ప్రైవేటు రంగానికి అప్పగించడం)**

★ ప్రభుత్వానికి చెందిన రంగాల్లోకి ప్రైవేటు రంగాన్ని అనుమతించే ప్రక్రియ - **ప్రైవేటీకరణ**

★ ఒక దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలతో కలిపివేయడం దేనికి చెందింది - **ప్రపంచీకరణ (గ్లోబలైజేషన్)**

★ ప్రైవేటీకరణ అనే పదాన్ని మొదటగా ప్రస్తావించింది

**- పీటర్ డ్రక్కర్ (ఈ పదాన్ని ఈయన 'ద ఏజ్ ఆఫ్ డిస్‌కంటిన్యుటీ' అనే గ్రంథంలో ప్రస్తావించారు.)**

★ మన దేశంలో కొన్ని రంగాల్లో ప్రైవేటీకరణ చేసిన సంవత్సరం - **1980 (రాజీవ్ గాంధీ)**

★ భారత్‌లో ఆర్థిక సంస్కరణలను చేపట్టిన సంవత్సరం - **1991**

★ నూతన పారిశ్రామిక విధానాన్ని చేపట్టిన సంవత్సరం - **1991**

★ నూతన ఆర్థిక విధాన లక్ష్యాలేవి?

**ఆర్థిక వృద్ధిరేటు పెంపు, ఆదాయ, ప్రాంతీయ అసమానతలను తగ్గించడం, సంపూర్ణ ఉద్యోగిత, పేదరిక తగ్గింపు.**

★ 'ఆర్థిక కార్యకలాపాలు జాతుల రాజకీయ సరిహద్దులను దాటి విస్తరించడమే ప్రపంచీకరణ' అని తెలిపింది - **దీపక్ నాయర్**

★ ప్రపంచ దేశాల మధ్య ఏ అంశాల్లో స్వేచ్ఛా ప్రవాహం ఉంటే దాన్ని ప్రపంచీకరణ అంటారు?

**1) వస్తుసేవలు, 2) మూలధనం, 3) శ్రామికులు, 4) సాంకేతిక పరిజ్ఞానం.**

★ ప్రపంచీకరణ లాభాలు ఏవి?

**– విదేశీ పెట్టుబడుల లభ్యత, సాంకేతిక పరిజ్ఞానం, మార్కెట్ల విస్తరణ, నాణ్యమైన ఉత్పత్తులు, ఉపాధి, అభివృద్ధి**

★ భారత్‌లో ప్రపంచీకరణకు తీసుకున్న చర్యలు -

**1) రూపాయి విలువ సవరణ, 2) దిగుమతుల సరళీకరణ, 3) విదేశీ పెట్టుబడుల ఆకర్షణ**

★ సరళీకృత మారకద్రవ్య యాజమాన్య వ్యవస్థ (ఎల్‌ఈఆర్ఎంఎస్)ను ఎప్పుడు ప్రవేశపెట్టారు? **– 1992–93**

★ రూపాయి మారక రేటును నిర్ణయించే ప్రక్రియను మార్కెట్ శక్తులకు వదిలేసిన సంవత్సరం - **1993**

★ ప్రస్తుత ఖాతాకు పూర్తి మార్పిడిని ప్రవేశపెట్టిన సంవత్సరం - **1994**

★ 'రూపాయి మూలధన ఖాతాపై పూర్తి మార్పిడి రేటు'పై వేసిన కమిటీ - **తారాపోర్ కమిటీ**

★ 1991 పారిశ్రామిక తీర్మానాన్ని ఏ నమూనాగా పిలుస్తారు - **రావు – మన్మోహన్ నమూనా**

★ పారిశ్రామిక సంస్థలు లైసెన్స్ తీసుకోవాల్సిన రంగాలు

**– 5 అవి: 1) ఆల్కహాల్ 2) సిగరెట్లు 3) హానికారక రసాయనాలు 4) రక్షణ 5) పారిశ్రామిక పేలుడు పదార్థాలు**

★ ప్రభుత్వ రంగం ఆధీనంలోని పరిశ్రమలు - **3. (అణుశక్తి, రైల్వేలు, రక్షణ)**

★ భారత్‌లో మొదటి కాగితపు మిల్లును ప్రారంభించిన సంవత్సరం - **1870**

★ కాగితపు పరిశ్రమపై ధర నియంత్రణను తొలగించిన సంవత్సరం - **1988**

★ ఇండియన్ పెట్రో కెమికల్ కార్పొరేషన్ లిమిటెడ్‌ను ఎక్కడ స్థాపించారు? - **బరోడా**

★ చిన్న పరిశ్రమల ప్రాధాన్యాన్ని 'Small is beautiful' అని తెలియజేసింది - **షుంపీటర్**

★ చిన్నతరహా పరిశ్రమలపై ఏర్పాటు చేసిన కమిటీ - అబిద్ హుస్సేన్ కమిటీ

★ చిన్నతరహా పరిశ్రమల సమస్యల పరిశీలనకు కార్వే కమిటీని నియమించిన సంవత్సరం - 1955

★ SIDBI ని ఏర్పాటు చేసిన సంవత్సరం - 1990

★ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి చట్టాన్ని చేసిన సంవత్సరం - 2006

★ జిల్లా పరిశ్రమల కేంద్రాలను ఏర్పాటు చేసిన సంవత్సరం - 1979

★ జాతీయ పెట్టుబడుల నిధి (ఎన్ఐఎఫ్)ను ఎప్పుడు ప్రారంభించారు? - 2007 అక్టోబరు 7

★ వస్త్ర ఉత్పత్తిలో తొలి మూడు స్థానాల్లో ఉన్న రాష్ట్రాలు - మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు

★ జౌళి రంగంపై ఏర్పాటు చేసిన కమిటీ - సత్యం కమిటీ

★ TISCO ను ఎక్కడ ప్రారంభించారు? - జంషెడ్‌పూర్ (1907)

★ మొదటి ప్రభుత్వ రంగ ఇనుము కర్మాగారం - విశ్వేశ్వరయ్య ఐరన్ & స్టీల్ వర్క్ (కర్ణాటక)

★ జాతీయ ఉక్కు విధానాన్ని ప్రకటించింది - 2005

★ స్థూల స్థిర మూలధన కల్పనకు నిర్వహణ మూలధనం / చర మూలధనాన్ని కలిపితే వచ్చేది - స్థూల దేశీయ మూలధన కల్పన (జీడీసీఎఫ్)

★ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించే ప్రక్రియను ఏమంటారు? - పెట్టుబడుల ఉపసంహరణ

★ పెట్టుబడుల ఉపసంహరణను 1991-92 లో ప్రారంభించారు.

★ ఎంఆర్‌టీపీ చట్టాన్ని చేసిన సంవత్సరం - 1969

★ ఎంఆర్‌టీపీ కమిషన్‌ను ఏర్పాటు చేసింది - 1970

★ సంయుక్త రంగంలో స్థాపించిన పరిశ్రమలు ఏవి? – కొచ్చి, మద్రాస్ రిఫైనరీలు, మద్రాస్ గుజరాత్ ఫెర్టిలైజర్లు మొదలైనవి.

★ కొచ్చి రిఫైనరీని స్థాపించిన సంవత్సరం - 1963

★ మద్రాస్ రిఫైనరీని స్థాపించిన సంవత్సరం - 1965

★ పారిశ్రామిక లైసెన్సింగ్ విచారణ సంఘం అధ్యక్షుడు – దత్ (1969)

★ సంయుక్త రంగం సిఫారసు చేసిన కమిటీ - దత్ కమిటీ

★ స్వదేశంలోని పారిశ్రామిక వ్యాపార సంస్థల వాటాలు, డిబెంచర్లలో విదేశీ సంస్థలు చేసే పెట్టుబడి - పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు

★ ఒక దేశంలో ప్రధాన కార్యాలయం ఉండి, అనేక దేశాల్లో ఉత్పత్తి, వ్యాపార కార్యక్రమాలను నిర్వహించే సంస్థలను ఏమంటారు? - బహుళ జాతి సంస్థలు (ఎంఎన్‌సీలు)

★ స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా (సెయిల్)ను స్థాపించిన సంవత్సరం - 1974

★ భారత్‌లో మొదటి ఆధునిక వస్త్ర మిల్లును ముంబయిలో ఎప్పుడు స్థాపించారు? - 1854

★ భారత్‌లో టెక్స్‌టైల్ ఆధునికీకరణకు నిధిని ఏర్పాటు చేసిన సంవత్సరం - 1986 (ఈ నిధిని ఐడీబీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.)

★ మొదటి జనపనార పరిశ్రమను స్థాపించింది - 1888

★ పారిశ్రామిక అభివృద్ధి నియంత్రణ చట్టాన్ని చేసిన సంవత్సరం - 1951

★ ఎంఆర్‌టీపీని రద్దు చేసి పోటీ చట్టాన్ని చేయాలని సిఫారసు చేసింది - రాఘవన్ కమిటీ

★ కాంపిటీషన్ చట్టాన్ని చేసిన సంవత్సరం - 2002

★ పారిశ్రామిక విత్తం అంటే? – పరిశ్రమల స్థాపనకు అయ్యే మూలధనం

www.eenadupratibha.net

## మాదిరి ప్రశ్నలు

**1.** భారత్‌లో తొలి పారిశ్రామిక తీర్మానాన్ని ఎప్పుడు రూపొందించారు?

1) 1956 2) 1948 3) 1973 4) 1991

**2.** 1948 పారిశ్రామిక తీర్మానాన్ని ప్రకటించిన పరిశ్రమల మంత్రి ఎవరు?

1) మౌలానా ఆజాద్ 2) పటేల్

3) శ్యామాప్రసాద్ ముఖర్జీ 4) అంబేద్కర్

**3.** మొదటి పారిశ్రామిక తీర్మానం పరిశ్రమలను ఎన్ని రకాలుగా వర్గీకరించింది?

1) 3 2) 4 3) 5 4) 2

**4.** మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు పునాది వేసిన పారిశ్రామిక తీర్మానం ఏది?

1) 1948 2) 1956 3) 1977 4) 1991

**5.** 'ఆర్థిక రాజ్యాంగం' అని పిలిచే పారిశ్రామిక తీర్మానం ఏది?

1) 1948 2) 1956 3) 1977 4) 1991

**6.** జాయింట్ సెక్టార్‌కు ప్రాధాన్యం ఇచ్చిన తీర్మానం ఏది?

1) 1973 2) 1977 3) 1991 4) 1956

**7.** జాయింట్ సెక్టార్‌ను సిఫారసు చేసిన కమిటీ ఏది?

1) దత్ కమిటీ 2) మహలనోబిస్ కమిటీ

3) మహాజన్ కమిటీ 4) మల్హోత్రా కమిటీ

**8.** 'న్యూక్లియస్ ప్లాంట్' భావనను ప్రవేశపెట్టిన తీర్మానం ఏది?

1) 1948 2) 1956 3) 1977 4) 1980

**9.** ప్రస్తుతం లైసెన్స్ తీసుకోవాల్సిన పరిశ్రమలు ఎన్ని?

1) 8 2) 5 3) 4 4) 3

**10.** ప్రభుత్వానికి రిజర్వ్ చేసిన పరిశ్రమల రంగం ఏది?

1) అణుశక్తి 2) రైల్వే రవాణా 3) అణుశక్తి ఖనిజాలు 4) పైవన్నీ

**జవాబులు**

1-2; 2-3; 3-2; 4-1; 5-2; 6-1; 7-1; 8-4; 9-2; 10-4.

**రచయిత: దాసరి రాజేందర్**

www.eenadupratibha.net
www.eenadupratibha.net